నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | మార్చి 15, 2025 | www.navatelangana.com

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ నవాబుపేట

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కొంగల బాలరాజ్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆ గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. అతని తల్లి యాదమ్మ పోలీసులను ఆశ్రయించి కొడుకు ఆత్మహత్య గల కారణాలు అప్పుల తట్టుకోలేని తన కొడుకు తన బొలోరో వాహనానికి ఉరేసుకొని చనిపోయాడని తెలిపారు. గత కొన్ని రోజులుగా అప్పుల ఇచ్చిన వారు ఫోన్ చేస్తున్నారని తనతో చెప్పుకొని బాధపడేవాడని అప్పుల బాధ భరించలేకనే క్షణికావేశంలో బొలెరో వాహనానికి ఉన్న తాడుతో ఉరేసుకొని సెల్ఫీ ఫోటో తీసి తన స్నేహితులకు వాట్సప్ ద్వారా పంపి చనిపోయాడని తెలిపారు. తన కొడుకు ఆత్మహత్యపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది. ఈ సందర్భంగా యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలం దొండ్లపల్లి గ్రామ పంచాయతీలో కుర్వ యాదయ్య(36) అనారోగ్యంతో మరణించారు.సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. కుర్వ యాదయ్య అంత్యక్రియల ఖర్చుల కోసం వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో రంజిత్ గౌడ్, శశిధర్, లింగం, వంశిక్రిష్ణ, కుర్వ మల్లేష్, కురవ రాము, నరేష్, శ్రీహరి, బూచ్చన్న, కుర్వ అంజనేయులు, రాకేష్, సాయిరాం, కాశవులు, బీఆర్ఎస్‌నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సహాయక చర్యల పురోగతిపై సమీక్ష

- మినీ హిటాచీ ద్వారా తవ్వకాలు మొదలు
- జీరో పాయింట్ దగ్గర నెర్రెలు బారుతున్న పైభాగం
- 21 రోజుల నుంచి రెస్క్యూ టీం సొరంగంలో సహాయక చర్యలు
- కనబడని కార్మికుల ఆచూకి
- సొరంగంలో రెండో పాయింట్ దగ్గర వెదజల్లుతున్న దుర్గంధం
- పూర్తి ఆపరేషన్‌కు మరో రెండు రోజుల సమయం పట్టే అవకాశం

అత్యంత ప్రమాదకరమైన స్థలంలో రోబోలను ఉపయోగిస్తూ... మిగితా ప్రాంతంలో కాంక్రీట్‌గా మారిన మట్టిని తవ్వడానికి మినీ హిటాచీలను ఉపయోగిస్తూ సొరంగంలో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. అయితే జీరో పాయింట్ దగ్గర పైభాగం నెర్రెలు బారి కూలే అవకాశాలు ఉండటంతో అక్కడికి కార్మికులు వెళ్లరాదని మార్కింగ్ ఇచ్చారు. జీరో పాయింట్ దగ్గర కడావర్ డాగ్స్ గుర్తించి రెండు పాయింట్ల దగ్గర తవ్వకులు చేస్తుండగా దుర్గందం వెదజల్లుతోంది. ఇక్కడే మిగితా కార్మికుల మృత దేహాలు ఉండే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. జరుగుతున్న పురోగతిని బట్టి మరో రెండు రోజుల్లో ఆపరేషన్ విజయవంతం అవుతుందని అధికారులు, రెస్క్యూ టీం సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 21 రోజులుగా జరుగుతున్న సహాయక చర్యలపై అధికారులు ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ముందుకు కదులుతున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

శ్రీశైలం సమీపంలోని దోమలపెంట దగ్గర ఉన్న ఎస్ఎల్‌బీసీ సొరంగంలో 21 రోజుల క్రితం జరిగిన ప్రమాధంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు రెస్క్యూ టీం ఇరవై నాలుగు గంటలు శ్రమిస్తోంది. క్యడావర్ డాగ్స్, జీపీఆర్ ద్వార గుర్తించిన ప్రదేశాలలో తవ్వకాలు చేస్తున్నారు. ఒకవైపు కార్మికులు, మరో వైపు రెండు మినీ హిటాచీలు, జీరో పాయింట్ దగ్గర రోబోలు తవ్వి మట్టిని కన్వేర్ బెల్టు మీదకు పోస్తున్నారు.రోబోలు సొరంగంలో పనిచేయడానికి సాంకేతిక సమస్యలు అడ్డు రావడం వల్ల అవి పూర్తి స్థాయిలో పనిచేయలేక పోతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఎన్ని అడ్డంకులు





వచ్చినా.. సహాయక చర్యలను మాత్రం ఆపడం లేదు. సొరంగంలో వచ్చే దుర్వాసన రావడంతో కార్మికులు సొరంగంలో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గాలి వెలుతురు, షానిటేషన్ సమస్యలు రోజు రోజుకు తీవ్రంగా మారుతున్నాయి. 24 గంటలు 150 మంది సొరంగంలో ఉండటం చేత ఈ సమస్యలు ఎదురౌతున్నాయి. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నిర్వహిస్తున్న సహాయక చర్యల పట్ల కార్మికులను, రెస్క్యూ టీం సభ్యులను అధికారులను ప్రశంసిస్తున్నారు.టన్నెల్‌లో నిరంతరాయంగా కొనసాగుతున్నసహాయక చర్యలను డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, శుక్రవారం సహాయక బందాల ఉన్నతాధికారు లతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.టన్నెల్ లోపల సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 30 సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్ ను సమర్థవంతమైన సహాయక చర్యల కోసం పంపినట్లు వెల్లడించారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు, టన్నెల్ లోపల పనులను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుందని వారంటున్నారు.మాన్యువల్ డిగ్గింగ్ కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోను వినియోగిస్తున్నారని, ఇది అధునాతన సాంకేతికతతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియను నిర్వహిస్తుందని తెలిపారు., డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి ఈ ప్రక్రియను ఏర్పాటు చేసినట్లు వివరించారు.వాక్యూమ్ ట్యాంకు ద్వారా వచ్చిన మట్టిని గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలించవచ్చని వివరించారు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం గల యంత్రాల వినియోగం ద్వారా సహాయక చర్యలను మరింత సమర్థంగా, వేగంగా పూర్తి చేయడానికి సహాయ పడుతుందని తెలిపారు .ఆర్మీ,సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ,ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైడ్రా,అన్వి రోబోటిక్స్, దక్షిణ మధ్య రైల్వే, బృందాలు, సహాయక చర్యల లో పాల్గొంటున్నట్లు వివరించారు.



జరుగుతున్న సహాయక చర్యలను పరిశీలిస్తే రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సొరంగంలో కడావర్ డాగ్స్ గుర్తించిన ప్రదేశం నుండి దుర్గంధం వస్తోంది. డి-2 ప్రాంతంలోనే

మరో రోండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి

మృత దేహాలు ఉండే అవకాశాలు ఉన్నట్లు అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు. అయితే నీటిపాల్ మాదిరిగా ఊట, పేరుక పోతున్న మట్టి సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. జీరో పాయింట్ దగ్గరకు వెళ్లడానికి నిరంతరం పనిచేస్తే... 24 గంటల్లో ఆపరేషన్ పూర్తయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. త్వరగా ఆపరేషన్ పూర్తి చేసి కార్మికుల ఆచూకి కనుగోనాలన్న తపనతో రెస్క్యూ టీం ప్రాణాలను ఫణంగా పెట్టి సొరంగంలో తవ్వకాలు చేస్తున్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- మీడియా రంగాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు
- టీ డబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్



నవ తెలంగాణ -మహమ్మదాబాద్/ గండీడ్

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్ పేర్కొన్నారు.శుక్రవారం ఉమ్మడి గండీడ్ మండల కేంద్రంలో జర్నలిస్టుల సభ్యత్వ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వాలు వచ్చిన మీడియా రంగాన్ని పట్టించుకోవడంలేదన్నారు. జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇండ్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిపోయిన అక్రిడేషన్ కార్డుల గడువు పెంచుతూ పోతున్నారని వెంటనే అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్ కార్డులు అందజేయాలని అన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రభుత్వానికి అనుకూలంగా పని చేయకుండా జర్నలిస్టుల సంక్షేమం కొరకు అహర్నిశలు పాటుపడే ఏకైక యూనియన్ టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ అని అన్నారు. ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వాలు ఫోర్త్ ఎస్టేట్ ను అనగదొక్కుతున్నాయన్నారు. కార్యక్రమంలో టిడబ్ల్యూ జేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహులు, జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్,జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, అగ్నిదారవెంకటేష్, మనం వెంకటేష్ ,మధు గౌడ్ ,యాదగిరి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, గుడ్డేమోల్ల హనుమంతు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మార్క్స్ వర్ధంతి

నవతెలంగాణ మహబూబ్ నగర్

కారల్ మార్క్స్ 142 వ వర్ధంతి సభ శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షత వహించారు.ముందుగా కారల్ మార్క్స్ చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ ప్రసంగిస్తూ కారల్ మార్క్స్ 1818 మే 5న జర్మనీ దేశంలో ట్రైర్ పట్టణంలో జన్మించి 1883 మార్చి 14న మరణించారన్నారు. నేటికీ కారల్ మార్క్స్ 142 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. కారల్ మార్క్స్ రచనలు 1848 లో కమ్యూనిస్టు ప్రణాళిక, 1867 లో దాస్ క్యాపిటల్ పెట్టుబడి గ్రంథాలు ప్రపంచ పెట్టుబడిదారులను ఉలిక్కి పడేలా చేశాయని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ప్రణాళిక 1848లో ఫిబ్రవరి 21న మొట్టమొదటిసారిగా విడుదల అయిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు కేవలం 177 సంవత్సరాల కాలం గడిచిన.,కారల్ మార్క్స్ ప్రపంచాన్ని పరిపరి విధాలుగా తత్వవేత్తలు విశ్లేషిస్తున్నారన్నారు. చలన సూత్రాల ఆధారంగా మార్చడమే కమ్యూనిస్టుల పని అని కార్యాచరణను ప్రపంచానికి కారల్ మార్క్స్ అందించడం జరిగిందన్నారు. దాంతో మొట్టమొదటిసారిగా 1871లో కార్మిక వర్గం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. 72 రోజులకు పెట్టుబడిదారీ వర్గం అనేక కుట్రలతో కూలదోచింది. దాని అనుభవాలను అధ్యయనం చేసి మార్క్సిజాన్ని అవ పోసన పట్టిన వి.ఐ. లెనిన్ మార్క్సిజం నిర్దిష్ట పరిస్థితిలకు నిర్దిష్టంగా అధ్యయనం చేసి రష్యా లో 1917లో శాస్త్రీయ సోషలిజం సాధించిందన్నారు. అక్టోబర్ విప్లవం జయప్రదం అయ్యి, 1990లో రష్యాలో సోషలిజం కూలిపోయిందని తెలిపారు. దాంతో సిద్ధాంతాలకు కాలం చెల్లిందని పెట్టుబడిదారి సమాజమే చివరి దశ అని బూర్జువా మేధావులు, పెట్టుబడిదారులు సంబరపడ్డ, 18 సంవత్సరాల కాలంలోనే 2008లో పెట్టుబడిదారీ సమాజం ఆర్థిక సంక్షోభంతో కుదేలయిందన్నారు. నాటినుండి నేటి వరకు పెట్టుబడిదారీ సమాజాలు ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుందని గుర్తు చేశారు. నిరుద్యోగం పెరిగి ప్రపంచమంతా దారిద్యం, ఆకలి చావులు, ఆత్మహత్యలు,ఆర్థిక అసమానతలు తీవ్రమైన దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచమంతా అనేక తిరుగుబాట్లు జరుగుతున్నాయన్నారు. మార్క్సిజం ఆధారంగా ఏర్పడ్డ దేశాలు చైనా, క్యూబా, వియత్నాం, ఉత్తరకొరియా, లావోస్ దేశాల్లో ఆర్థిక సంక్షోభం నుండి తట్టుకొని స్థిరంగా అభివృద్ధి చెందుతున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదానికి - చైనా సోషలిజం కు మధ్య వైరుధ్యం తీవ్ర రూపం దాలుస్తున్నది. లాటిన్ అమెరికా దేశాల్లో దాదాపు పది దేశాల్లో ఎర్రజెండా ఎన్నికల ద్వారా గెలిచి రెపరెపలాడుతుంది. ఇటీవల కాలంలో శ్రీలంక లో 2024 నవంబర్ లో ఎన్నికలు జరగగా మూడు శాతం ఓట్లు, మూడు సీట్లు ఉన్నా కమ్యూనిస్టులు 159 ఎంపీ సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దేశ అధ్యక్షుడుగా ఎన్నికల్లో కమ్యూనిస్టు నాయకులు దిశలు మార్చారని తెలిపారు. భారత దేశంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా అందరికి విద్య, వైద్యం అందించడం, కనీస వేతనాలు అమలు చేయడంలో ముందున్నదన్నారు. ప్రత్యామ్నాయ విధానాలతో సీపీఐ(ఎం) దూసుకుపోతుందన్నారు. కాబట్టి మార్క్సిజం ది భవిష్యత్తు. పెట్టుబడిదారీ సమాజానికి సోషిలిజం ప్రత్యామ్నాయమని అర్థమవుతుంది. మార్క్స్ మరణించి 142 ఏళ్ళయినా ప్రపంచమంతా కారల్ మార్క్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి,జిల్లా నాయకులు బి.చంద్రకాంత్, కే.ప్రశాంత్, వీరాంజనేయులు, నాయకులు ఖమర్ అలీ, భరత్, నందు, ప్రవీణ్, భాస్కర్ పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- నవాబుపేట

మండల పరిధిలోని లింగం పల్లి గ్రామంలో నిరుపేద వ్యక్తి కొంగళ్ళ బాల్ రాజ్ చనిపోయింది. అతని తల్లికి ఆర్థిక స్థోమత లేక అంత్యక్రియలకు ఆ తల్లి ఇబ్బందులు పడుతున్న సందర్భంలో నిరుపేద కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. ఆ గ్రామ యువత అందరూ ముందుకు వచ్చి 12,500రూపాయలు ఇచ్చారు. గ్రామ పెద్దలు అందరూ కలిసి మృతుని కుటుంబానికి 10,800 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. మాజీ జడ్పీటీసీ రవిందర్ రెడ్డి రూ.5వేలు, మాజీ ఎంపీపీ శీనయ్య 3500 రూపాయలు ఇచ్చి బాల్ రాజు తల్లికి పరామర్శించారు. అతని తల్లి యాదమ్మకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో యాదగిరి మల్లేష్ అంజిలయ్య కృష్ణయ్య నర్సిములు రాములు ఇస్తారయ్య బాలకిష్టయ్య, వెంకటయ్య తిరుపతయ్య అంజయ్య యాదయ్య బాబు భరత్ ప్రకాష్ నరేష్ యాదయ్య మల్లేష్, కృష్ణ, చెన్నయ్య, జగదీష్ ,రమేష్, మైబు తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

నవ తెలంగాణ మహమ్మదాబాద్

గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైన ఘటన మండలంలోని ముందలి తాండ గ్రామ శివారులో చోటుచేసుకున్నది. ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మృతి చెందిన వృద్ధురాలి వయసు సుమారుగా (60) సంవత్సరాలు ఉండవచ్చునని తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు గుర్తు తెలియని వృద్ధురాలి గా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



హోళీ..రంగుల కేళీ

- రంగులేసుకున్న పాలమూరు
- ఘనంగా హోలీ పండగ సంబరాలు
- ఉమ్మడి జిల్లాలో ఘనంగా హోళీ ఉత్సవాలు
- రసాయానిక రంగులతోనే ఆడిన హోళీ
- సాంప్రదాయ రంగలపై దృష్టి సారించని పాలకులు



బాలానగర్‌లో..

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

హోళీ పండుగ పురస్కరించుకొని శుక్రవారం పాలమూరు పట్టణం వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద ఆడ మగ అందరూ కలిసి రంగులు చల్లుకొని కేరింతల మధ్య ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ జరుపుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సీనియర్ సిటిజన్స్ వివిధ సంస్థల ప్రతినిధులు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పోలీస్ శాఖ తరపున ఎలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గురువారం అర్ధరాత్రి పట్టణంలోని వివిధ కోడళ్ళల్లో కామ దహనం చేశారు.

మహమ్మదాబాద్ : మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఒక చిన్నారులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.మండలంలో ఈ హోలీ వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు.

రాజాపూర్ : హోళీ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాజపూర్ మండల కేంద్రంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా హోలీ పండుగను జరుపుకున్నారు. వాహనదారులపై రంగులు చల్లరాదని రాజాపూర్ మండల ఎస్ఐ శివానంద్ గౌడ్ సూచించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా అందరూ కలిసి మెలిసి శాంతియుతంగా హోళీ సంతోషంగా పండుగ సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు.వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు రంగులు చల్లుకుంటూ హోళీ పెండుగను ప్రతిబింబించేలా పండుగను జరుపుకుంటున్నారు.

బాలానగర్ : కులము, మతము భేదము తారతమ్యము లేకుండా చిన్న పెద్దలు శుక్రవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు అందరూ కలిసి హోళీ సంబరాలు నిర్వహించారు.గ్రామ గ్రామాలలో మహిళలు పిల్లలు సహితం హోళీ సంబరాలు జరుపుకున్నారు. బాలానగర్ బస్టాండ్ కూడాలి వద్ద జాతీయ రహదారి ఫ్లైఓవర్ పనులు జరుగుతున్న దృష్ట్యా ప్రజలు మండల పరిధిలోని పెద్దయపల్లి శివారులో హోళీ సంబరాలు జరుపుకున్నారు. బాలానగర్ మండలంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు పురుషులు అందరూ హోళీ సంబరాల్లో మునిగితేలారు రంగు రంగులతో ఆటలాడుకుంటూ విన్యాసాలు చేసుకుంటున్నారు. ఈ విన్యాసాలను వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తిలకించారు.

మిడ్జిల్ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో యువత రంగులతో ఆడుకుంటూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ హెూలీ పండుగ ముఖ్య ఉద్దేశం.పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రసాయన రంగులతో పాటు సేంద్రియ రంగులతో హోళీ జరుపుకున్నారు. మరోవైపు గ్రామాలలో తెల్లవారుజాము నుంచే హోళీ సంబరాలు మొదలయ్యాయి.

హోళీ అనగానే మనకు రంగలు గుర్తుకు వస్తాయి. ప్రకృతిలో సహజసిద్ధంగా మోదుగు పూలతో తయారు చేసిన రంగులను వదలి రసయానిక రంగలను వాడుతున్నారు. హోళీ రంగుల విషయంలో ప్రభుత్వం ప్రజలను చైతన్యం చేసేందుకు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని సామాజిక వర్గాల వారు హోళీ ఆడుతారు. హోళీ జరుపుకోవడానికి కారణాలేమయినా ఈ పండగ వచ్చే వసంత మాసం ఆరంభానికి చిహ్నంగా జరుపుకుంటారు. ముఖ్యంగా కులమత, జాతి బేదాలు లేకుండా అందరూ సంతోషంగా రంగల కేలీలో ఆడుకున్నారు. కంపెనీలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల వారు ఒక దగ్గర చేరి ఈ పండగను జరుపుకుంటారు.ఈపండగను కోలాటం, బొడ్డెమ్మతో వివిధ రకాల నృత్యాలతో జరుపుకున్నారు.



నవాబ్‌పేటలో..





మహబూబ్‌నగర్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | మార్చి 15 2025 | www.navatelangana.com

బొల్లారంకు ఆర్టీసీ బస్సు పునరుద్ధించాలి



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధించాలని సీపీఐ(ఎం) గ్రామ కన్వీనర్ ,మండల నాయకులు బాల గౌడ్, ఎం కృష్ణయ్య ,నాగరాజు ,వి కృష్ణయ్య, గ్రామ నాయకులు వెంకటస్వామి, రామ కృష్ణ, రంగస్వామి ప్రకటనలో పేర్కొన్నారు. కొల్లాపూర్ నుంచి బొల్లారం,, కొర్లకుంట గ్రామాల మీదుగా వనపర్తికి , గ్రామం నుంచి ఎనిమిది గంటలకు గంటలకు బయలు దేరేది. రావడంలేదన్నారు. తిరిగి సాయంత్రం ఐదు గంటలకు వనపర్తి నుంచి కొల్లాపూర్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సు నిలిపివేయడం జరిగిందన్నారు. గత కొన్ని నెలల కిందట ఆర్టీసీ బస్సులు పునరుద్ధించాలని గ్రామస్తులు, కళాశాల విద్యార్థులు కేతపల్లి స్టేజీ దగ్గర కొల్లాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ధర్నా చేశారు.అయిన ఆర్టీసీ అధికారులు స్పందించలేదు. ఇప్పటికైనా అ గ్రామానికి ఆర్టీసీ బస్సు పంపించాలన్నారు.లేకుంటే గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.

గ్రూప్ -1లో మెరిసిన వడ్డెవాట ఆణిముత్యం

- అభినందించిన నాయకులు...



నవతెలంగాణ -మదనాపురం

కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామానికి చెందిన మండ్ల పుష్పలత, వెంకట్ స్వామి కుమారుడు మండ్ల పవన్ కుమార్ నాయుడు గ్రూప్ -1 ఫలితాల్లో సత్తాచాటారు. కొత్తకోట మండల కేంద్రంలోని వారి నివాసానికి మదనాపురం మండల మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్, నాయకులు, పత్రిక మిత్రులు వెళ్లి మండ్ల పవన్ కుమార్‌ని శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.మండ్ల చంద్రయ్య అయిన తాత ఆశయాలను నెరవేర్చిన పవన్ ముందు ముందు మంచి లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.కొత్తకోట సిఐ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయన తండ్రి వెంకట్ స్వామి,తల్లి పుష్పలత ప్రోత్సాహం మెండుగా ఉండటమే కాకుండా వారి కళను సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారన్నారు.యువత కూడా పవన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మంచి నడవడికలో నడవాలని వారు కోరారు. కార్యక్రమంలో మదనాపురం మండల బిఆర్ఎస్ నాయకులు,రిపోర్టర్ పల్లెపాగ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్యా నాయక్‌కు గాయాలు



నవతెలంగాణ - వీపనగండ్ల

అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వల్లభాపురం గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్యా నాయక్ ఉదయం ఉపాధి పనుల దగ్గరికి వెళ్లి పనులు చేస్తున్న కూలీల ఫోటోలు సెల్ ఫోన్ లో తీసుకొని తిరిగి వస్తున్న సందర్భంలో మోటార్ బైక్ పైన వస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను అడవి పంది తగిలి కాళ్ళు చేతులకు చర్మాన్ని కొరికి వెళ్లినట్లు తెలిపారు. గాయపడిన ఫీల్డ్ అసిస్టెంట్ ను కేతపల్లి గ్రామంలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి వెళ్లి చికిత్స చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

భగత్ సింగ్ వర్ధంతి గోడపత్రికల విడుదల



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి లో మార్చి 23న భగత్ సింగ్ 94వ వర్ధంతి నేపథ్యంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వనపర్తిలోని స్థానిక కార్యాలయం వద్ద భగత్ సింగ్ వర్ధంతి గోడ పత్రికలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అని గర్జించిన భగత్ సింగ్ దేశ ప్రజల కోసం ఉరికొయ్యను ముద్దాడారని, ఆయన ఆశయ స్ఫూర్తితో సమాజ మార్పు కోసం కృషి చేయాలన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పోటీలు, సెమినార్లు, చెకుముకి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నారన్నారు.యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, రాజకీయ నేతల స్వార్థ రాజకీయాల వలలో పడవద్దన్నారు.తాగుడు, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసలను చేస్తున్నారన్నారు. దేశ ప్రగతి కోసం, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలన్నారు. మార్చి 23న జరిగే భగత్ సింగ్ వర్ధంతి ఉత్సవాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా ఇన్‌చార్జి రమేష్,సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విష్ణు, చందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వనపర్తి డివిజన్ కార్యదర్శి వంశీ, పల్లవి పాల్గొన్నారు.

వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి



నవతెలంగాణ - ఆత్మకూరు

మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని మక్తల్ నియోజకవర్గ ఏవైసీ కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ కోరారు. వాకిటి శ్రీహరి సర్పంచి పదవి నుండి వివిధ పదవులు అను భవిస్తూ, ప్రస్తుతం ఎమ్మెల్యే స్థాయి వరకు అనేక సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా, పేద ధనిక బేదము లేకుండా అందరి కలుపుకొని పోయే వ్యక్తి, ప్రజా సేవకుడుగా పేరు గాంచిన వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నూతన ఎమ్మెల్సీలకు అభినందనలు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం లో నూతనంగా ఎన్నిక కాబడిన నూతన ఎమ్మెల్సీలను అమరచింత పట్టణానికి చెందిన రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హైదరాబాదులో గాంధీ భవన్ నందు ఘనంగా శాలువాలతో సన్మానించి, అభినందించారు. నూతనంగా ఎంపిక కాబడిన ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ గౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో..



పెబ్బేరులో..

కుటుంబాలను పరామర్శించిన నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని రామన్పాడు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాములు శుక్రవారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి సూచన మేరకు రాములు భౌతికకాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పునిచ్చారు.అదే విధంగా గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన మహేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన భార్య సుమిత్రకు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డెకృష్ణ, మాజీ ఎంపీపీ అక్కల మహాదేవన్ గౌడ్, చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, మండల నాయకులు శ్రీధర్ రెడ్డి, సాయిబాబా, అంజద్ అలీ, ఖదీర్, పాషా, గ్రామస్తులున్నారు.

ప్రపంచ మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్



- దాస్ క్యాపిటల్ పెట్టుబడి గ్రంథాలతో ప్రపంచ పెట్టుబడిదారుల ఉలిక్కిపాటు
- ఆర్థిక సంక్షోభంలో కూరుకున్న పెట్టుబడిదారీ సమాజం
- సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు
- ఘనంగా కారుల్ మార్క్స్ 142 వ వర్ధంతి సభ





నవతెలంగాణ - వనపర్తి

తన రచనలతో ప్రపంచాన్ని విప్లవం వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి, కమ్యూనిస్టు నేత కారల్ మార్క్స్ ప్రపంచ మహోన్నత వ్యక్తిగా ఎదిగారని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు అన్నారు. కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సభ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి అధ్యక్షత వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి. జబ్బార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్టా ఆంజనేయులు, ఎమ్.డి. జబ్బార్ ప్రసంగిస్తూ కారల్ మార్క్స్ 1818 మే 5న జర్మనీ దేశంలో ట్రైర్ పట్టణంలో జన్మించి 1883 మార్చి 14న మరణించారని తెలిపారు . నేటికీ కారల్ మార్క్స్ మరణించి 142 సంవత్సరాలు అవుతుందన్నారు. కారల్ మార్క్స్ ఎన్నో రచనలు చేశార న్నారు. ముఖ్యంగా 1848 లో కమ్యూనిస్టు ప్రణాళిక, 1867 లో దాస్ క్యాపిటల్ పెట్టుబడి గ్రంథాలు ప్రపంచ పెట్టుబ డిదారులను ఉలిక్కి పడేలా చేశాయన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక 1848లో ఫిబ్రవరి 21న మొట్ట మొదటిసారిగా విడుదలైందన్నారు. నాటి నుండి నేటి వరకు కేవలం 177 సంవత్సరాలయినా ఆదరణ తగ్గలేదన్నారు. ఈ కాలంలో కారల్ మార్క్స్ రచనలపై పరిపరి విధాలుగా తత్వవేత్తలు వ్యాఖ్యానించి, విశ్లేషించారన్నారు. కానీ దానిని చలన సూత్రాల ఆధారంగా మార్చడమే కమ్యూనిస్టుల పని అని కార్యాచరణను ప్రపంచానికి కారల్ మార్క్స్ అందించారన్నారు. దాంతో మొట్టమొదటిసారిగా 1871లో కార్మిక వర్గం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. 72 రోజులకు పెట్టుబడిదారీ వర్గం అనేక కుట్రలతో ఆ ప్రభుత్వాన్ని కుల దోసిందన్నారు. దాని అనుభవాలను అధ్యయనం చేసి మార్క్సిజాన్ని ఆవపోసన పట్టిన వి.ఐ. లెనిన్ మార్క్సిజం నిర్దిష్ట పరిస్థితిలకు నిర్దిష్టంగా అధ్యయనం చేసి రష్యా లో 1917లో శాస్త్రీయ సోషలిజం సాధించారన్నారు. అక్టోబర్ విప్లవం జయప్రదం అయిందన్నారు.1990లో రష్యాలో సోషలిజం కూలిపోయిందన్నారు. దాంతో సిద్ధాంతాలకు కాలం చెల్లిందని, మిగిలింది పెట్టుబడిదారి సమాజమేనని, చివరి దశ అని బూర్జువా మేధావులు, పెట్టుబడిదారులు సంబరపడ్డారన్నారు. కానీ 18 సంవత్సరాల కాలంలోనే 2008లో పెట్టుబడిదారీ సమాజం ఆర్థిక సంక్షోభంతో కుదేలైందన్నారు. నాటినుండి నేటి వరకు పెట్టుబడిదారీ సమాజాలు ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టా డుతున్నాయన్నారు. నిరుద్యోగం పెరిగిందన్నారు. ప్రపంచమంతా దారిద్ర్యము, ఆకలి చావులు, ఆత్మహత్యలు, ఆర్థిక అసమానతలు తీవ్రమైన దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచమంతా అనేక తిరుగుబాట్లు జరుగుతున్నా యన్నారు. మార్క్సిజం ఆధారంగా ఏర్పడ్డ దేశాలు చైనా, క్యూబా, వియత్నాం, ఉత్తరకొరియా, లావోస్ దేశాల్లో ఆర్థిక సంక్షోభం నుండి తట్టుకొని స్థిరంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. అమెరికా సామ్రాజ్యవాదానికి చైనా సోషలిజం కు మధ్య వైరుధ్యం తీవ్ర రూపం దాలుస్తున్నదన్నారు. లాటిన్ అమెరికా దేశాల్లో దాదాపు పది దేశాల్లో ఎర్రజెండా ఎన్నికల ద్వారా గెలిచి రెపరెపలాడుతుందన్నారు. ఇటీవల కాలంలో శ్రీలంక లో 2024 నవంబర్ లో ఎన్నికలు జరగగా మూడు శాతం ఓట్లు, మూడు సీట్లు ఉన్నా కమ్యూనిస్టులు 159 ఎంపీ సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దేశ అధ్యక్షుడుగా ఎన్నికల్లో కమ్యూనిస్టు నాయకులు దిశ నాయకె గెలిచారన్నారు. భారత దేశంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా అందరికి విద్య, వైద్యం అందించడం, కనీస వేతనాలు అమలు చేయడం లో ముందున్నదన్నారు. ప్రత్యా మ్నాయ విధానాలతో దూసుకుపోతున్నదన్నారు. కాబట్టి మార్క్సిజందే భవిష్యత్తు ఉండబోతుందన్నారు.పెట్టుబడిదారీ సమాజానికి సోషిలిజం ప్రత్యామ్నాయమని అర్థమవు తుందన్నారు. మార్క్స్ మరణించి 142 ఏళ్ళయినా ప్రపంచమంతా కారల్ మార్క్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్‌రెడ్డి, ఏ.లక్ష్మి సీపీఐ(ఎం) పట్టణ నాయకులు డి.కురుమయ్య, జి.బాలస్వామి, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, బిసన్న, రత్నయ్య,కృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల కోసం ఉద్యమించాలి

- జిల్లా కార్యదర్శి లక్ష్మి



నవతెలంగాణ - వనపర్తి

చట్టపరంగా, రాజ్యాంగపరంగా స్త్రీలకు కల్పించిన హక్కులను అమలు జరిపించుకోవడం కోసం మనం ఉద్యమించాలని హరిద్వార్ జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి అన్నారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా భగత్ సింగ్ నగర్ లో ఐద్వా ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా ఐద్వా సీనియర్ నాయకురాలు సుగుణమ్మ జెండావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విమోచన నినాదాలుగా ఐద్వా నాటి నుంచి నేటి వరకు పనిచేస్తుందని తెలిపారు. ఐద్వా దేశవ్యాప్తంగా పట్టణాల్లోనూ గ్రామాల్లో ఉన్న సాధారణ మహిళల్ని సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఒక బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించడం కర్తవ్యం గా పెట్టుకుందన్నారు. ఇది స్త్రీ పురుషుల అసమానత్వాన్ని తొలగించడం కోసం, ప్రజాస్వామ్యం సమాన హక్కుల కోసం, సమాజంలో ఉన్న అన్ని రకాల అణిచివేతల్ని తొలగించడం కోసం ఈ సంఘం పనిచేస్తుందని తెలిపారు. దేశానికి కొన్ని దశాబ్దాల కిందటే స్వాతంత్రం వచ్చిన భారత రాజ్యాంగంలో స్త్రీ పురుషులకు అనేక హక్కులను ప్రకటించిన ఇప్పటికీ సమస్యలు వెంటాడు తున్నాయన్నారు. స్త్రీ పురుషుల మధ్య సమానత్వం లేదని, విద్య వైద్యం ఉపాధిలో ఇంకా స్త్రీల వెనుకబడి ఉన్నారన్నారు. సంస్కృతికంగా కూడా స్త్రీలు ఇంకా వెనకబడి ఉన్నారన్నారు. చట్టరీత్యా హక్కులున్నా అవేవీ కూడా స్త్రీలకు అందుబాటులో లేవన్నారు. వీటికి తోడు అత్యాచారాలు, వరకట్న మరణాలు, కుటుంబంలో హింస బలవంతపు పెళ్లిళ్లు ,బాల్య వివాహాలు, బహుభార్యత్వం వంటి అనేక సమస్యలు స్త్రీలను వేదిస్తున్నాయన్నారు. పేదరికం ఉండనే ఉన్నదన్నారు.ఈ పరిస్థితుల్లో స్త్రీలు తమకు తాము సంఘటితం కావాలని, తామొక్కరే కాకుండా ఇతర ప్రజాసంఘాలతో కార్మికులు, రైతుల, యువత, విద్యార్థులు వంటి సాధారణ ప్రజా సంఘాలతో కలిసిమెలిసి పనిచేస్తూ, ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్మించాలన్నారు.ఆ మహాసభలో ఆమోదించిన ఆశయాలు, కర్తవ్యాలను నెరవేర్చుకునేందుకు సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.వరకట్నం, బాల్య వివాహాలు, బహుభార్యత్వం వంటి దురాచారాలను రూపుమా పటం కోసం పనిచేయాలన్నారు. స్త్రీలకు పురుష లతో పాటు వివాహం చేసుకునే హక్కు, నచ్చిన వరున్ని ఎంపిక చేసుకుని హక్కు, ఇష్టం లేకపోతే విడిపోయే హక్కుఉండాలన్నారు. అంటరానితత్వం, కులతత్వం, మూఢనమ్మకాలు వంటి వాటి నుంచి స్త్రీలు బయటపడాలన్నారు. స్త్రీలు రైతులుగా, వ్యవసాయ కార్మికులుగా ఉన్నారన్నారు.కాబట్టి కార్మికుల, వ్యవసాయ కార్మికుల, రైతుల హక్కుల కోసం ఉద్యమాలు చేయాలన్నారు. స్త్రీలను లైంగిక వస్తువులుగా చూపించే సంస్కృతి వ్యతిరేకిం చాల న్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు రక్షిత, గట్టమ్మ,రేణుక, కవిత,లలిత,యాదమ్మ ,ప్రసన్న, జయ,భాగ్య,కాలనీవాసులు,చిన్నారులు పాల్గొన్నారు.

సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - ఆత్మకూరు

సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో కాలనీలో పలు సమస్యలు సిపిఎం బృందానికి వచ్చినట్లు సిపిఎం పార్టీ మండల నాయకులు .అజయ్ , శ్యామ్ సుందర్, ఏ.బుచ్చన్న. .భక్తరాజు ఒక. ప్రకటన తెలిపారు. మరుగుదొడ్లు కాలనీలో లేనందున మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలు బహిర్ భూమికి వెళ్లడం వల్ల వాళ్ళ ఆత్మగౌరవం దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను అధికారికంగా ప్రారంభం చేసి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి, కమ్యూనిటీ హాల్ కు రహదారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో పాత ఇనుప కరెంటు స్తంభాలు ఉండడంతో షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉందని వెంటనే వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాల ను. వెయ్యాలని కాలనీలో పల్లె దవఖాన ప్రారంభించి ఏడాది దాటిపోతున్న డాక్టర్‌గాని నర్సులు గాని అందు బాటులో లేకపోవడం విడ్డు రమ్మని విచారం వ్యక్తం చేశారు.కావున నాలుగో వార్డ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీగా డిమాండ్ చేశారు.కార్యక్రమంలోవినోద్,నిశాంత్.కుమార్,వెంకటమ్మ, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలువిఫలం

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె.సూర్యం



నవతెలంగాణ - ఆత్మకూరు

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె.సూర్యం అన్నారు. శుక్రవారం అమరచింత, ఆత్మకూరు మండలం మండల శాఖ కార్యదర్శిల జనరల్ బాడీని నందిమల్ల పార్టీ ఆఫీసులో ఆశన్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోయిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక కర్షక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంన్నారు. దేశంలో ప్రజల ఆకలిని తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుందని, పేదలు మరింత పేదలుగా మారి ధనవంతులు అత్యంత ధనవంతులుగా అధిక మొత్తంలో కోటీశ్వరుల సంఖ్య పెరుగుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మోడీ గారి ప్రభుత్వం అంబానీ ఆదానిలాంటి కార్పొరేటు యజమానులకు అనేక సౌకర్యాలను కల్పిస్తూ వాళ్ల ధనాన్ని ఇంకా పెంచుకోవడం కోసం అవకాశం కల్పిస్తూ వారి వ్యవస్థలను నడుపుకోవడం కోసం సబ్సిడీలను మోడీ గారు ఇస్తున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి.ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా వీటన్నింటిని అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నత్తనడకన కొనసాగు తుంది. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్య దర్శి అను మంతు, జిల్లా నాయకులు ప్రసాద్, డివిజన్ నాయకులు రాజు, మండల కార్యదర్శి రాజన్న, శాఖా కార్యదర్శులు ఆశన్న, చింతల్, సామేలు, మసలమని, ప్రేమ రత్నం, వెంకటన్న, వెంకటన్న, రమేషు, చెన్నయ్య, సత్యనారాయణ, విజయ్, జిలాని, పాల్గొన్నారు.

ఘనంగా హోలీ వేడుకలు



పాన్‌గల్‌లో..





వీపనగండ్లలో..

నవతెలంగాణ - పెబ్బేర్

హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం పెబ్బేరు పట్టణంలో మినీ స్టేడియం నందు పెబ్బేరు టీచర్స్, శ్రీరంగాపూర్ టీచర్స్ టీం మధ్య జరిగిన క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లో పెబ్బేరు టీచర్స్ టీం ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పెబ్బేరు టీచర్స్ టీం 10 ఓవర్లు పూర్తి చేసుకొని 4 వికెట్లు కోల్పోయి 107 పరుగులు సాధించారు. 108 పరుగుల విజయ లక్ష్యంతో తో బరిలో దిగిన శ్రీరంగాపురం టీచర్స్ టీం 9 వికెట్లు కోల్పోయి 68 పరుగులు సాధించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా పి మహేష్ నిలిచారు.

పాన్‌గల్ : తెల్ల రాళ్లపల్లి తండా గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన మహిళలు యువకులు రంగులు చల్లుకొని గిరిజన సంప్రదాయ పద్ధతిలో వేడుకలను జరుపుకున్నారు ఈ వేడుకల్లో పానగల్ ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్య నాయక్ పాల్గొన్నారు

పెబ్బేరు : హోలీ సంబరాల్లో యువత మునిగి తేలారు. శుక్రవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలంలో హోలీ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పెబ్బేరు పురపాలక కేంద్రంలో యువత హోలీ సంబరాల్లో మునిగి తేలారు. ప్రధాన రహదారులు స్థానిక సుభాష్ చౌరస్తానందు ఒకరిపై ఒకరి హోలీ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు.

మదనాపురం : మదనాపురం మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హోలీ సంబురాలని గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులు,పెద్దలు రంగులు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళలు బొడ్డెమ్మలతో ఇల్లిల్లూ తిరుగుతూ పాటలు పాడారు.ప్రతి ఏటా నిర్వహించుకొనే హోలీని సుఖసంతోషాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని అభిప్రాయ పడ్డారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలో పాటు గోవర్ధనగిరి, గోపాల్ దీన్నే, కల్వరాల , తూముకుంట , బొల్లారం, పలు గ్రామాలలో యువతీ, యువకులు , చిన్నారులు, ప్రజలు హెూలీ పండుగ సందర్భంగా రంగులు చల్లుకొని కులమతాలకతీతంగా పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు

ఆత్మకూరు :ఆత్మకూరు పట్టణ ,మండల పరిధిలోని గ్రామాలలో శుక్రవారం హెూళీ పండుగను ఆనంద ఉత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుని చెడు నుంచి మంచి సాధించాలని ఆకాంక్షించారు. ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నందు కలిసి హెూళీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, తులసిరాజు, జిల్లా నాయకులు మొగలి గంగాధర్ గౌడ్, పాల్గొన్నారు. పట్టణం నందు పోలీస్ స్టేషన్ నందు ఆత్మకూరు ఎస్ఐ నరేందర్, అమరచింత ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి రంగులు చల్లుకొని సంబురాలు నిర్వహించుకున్నారు.

బీసీ కాలనీలో సీసీ రోడ్లు వేయాలి

- మిషన్ భగీరథ నీళ్ళు అందించాలి
- ఐదవ రోజు చేరిన దీక్షలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరాహార దీక్షలో 5వ రోజుకు చేరుకున్నాయి. గురువారం హోళీ సందర్భంగా కాలనీవాసులందరూ దీక్షా శిబిరం దగ్గర హోళీ పండుగ నిర్వహించుకుని అక్కడే నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కాలనీ గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని కాలనీలో సమస్యల పరిష్కారం కోసం పాలకులు ఎలాంటి శ్రద్ధ పెట్టకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సీసీ రోడ్లు వేయకపోవడం వల్ల నడవడానికి కూడా రావడంలేదని చిన్నపాటి వర్షం వస్తే బురుతమయం అయిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని సీసీ రోడ్లు వేయాలని కోరారు. అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నెంబర్లు లేవని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని, కాలనీలోకి రావడానికి దారికి అడ్డంగా గోడం నిర్మించాలని దాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ సభ్యులు పర్వతాలు రమేష్, అంబేద్కర్ బాలరాజు, రవి, గోపాల్, లక్ష్మణ్, నిరంజన్, రాము, సురేందర్, మధు, సురేష్, అమృత, హేమలత, ఈశ్వరమ్మ, వెంకటమ్మ, కాశమ్మ, మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, మండల కార్యదర్శి పోదిలి రామయ్య పాల్గొన్నారు.

మాదిగలకు న్యాయం జరిగేదాకా పోరాటం చేస్తాం

- 4వ రోజు దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు మాదిగ



నవతెలంగాణ - ఊరుకొండ

వెనుకబడిన మాదిగ జాతికి అన్ని విధాలుగా న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కొనసాగుతున్న దీక్షలో భాగంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న దీక్షలో భాగంగా ఆయన మాట్లాడారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా.. అణగారిన వర్గమైన మాదిగ జాతి విద్య, ఉద్యోగ, రాజకీయ పరంగా వెనుకబడుతూనే ఉందని.. అందుకు కారణం రాజ్యాంగం పొందుపరిచిన ఎస్సీ కులాలకు ఉమ్మడి రిజర్వేషన్ ప్రక్రియనే.. అని మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించిన హక్కులు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగాలని కోరుతున్నా విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విరుద్ధంగా మాదిగలకు రావాల్సిన వాటా 11 శాతం రిజర్వేషన్.. అదేవిదంగా ఎస్సీ వర్గీకరణ సూత్రం పాటించి గ్రూపు 1, గ్రూపు 2, గ్రూపు 3, మిగతా ఉద్యోగ నియామకాలు భర్తీ చేయాలనీ, మాదిగలకు మంత్రి వర్గంలో 2 స్థానాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ.. న్యాయం జరిగే వరకు మా పోరాటం మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో భవిషత్తు ఉద్యమానికి సిద్ధం అవుతామని గుర్తు చేసారు. కార్యక్రమంలో మాదిగ కళాకారుల మండల అధ్యక్షులు ఎర్రశయని పరమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, మాదిగ, కృష్ణ మాదిగ, ఆంజనేయులు మాదిగ, రాజు మాదిగ, తేజ మాదిగ, బంగారు మాదిగ, కృష్ణయ్య మాదిగ పాల్గొన్నారు.

వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ జిల్లా అధ్యక్షుడిగా మిత్ర రాజు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా మాజీ అధ్యక్షుడు నేతాజీ గౌడ్, తాలూకా అధ్యక్షులు కార్యదర్శులు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా మాజీ అధ్యక్షులు నేతాజీ గౌడ్, జిల్లా మాజీ నాయకులు, తాలూకా అధ్యక్షులు, సీనియర్స్ ఫోటోగ్రాఫర్స్‌తో కలసి జిల్లా సమావేశం ఏర్పాటు చేసినట్లు నేతాజీ గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి బీమాచారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ముగ్గురు ప్యానల్స్ అభ్యర్థులు మండల నాయకుల మద్దతు కోరారు. అందులో వీరేందర్ గౌడ్, మల్లేష్ యాదవ్, రాజు ప్యానల్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ ఎన్నికల్లో 20 మండలాలకు చెందిన వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు. అందులో 12 మండలాల మద్దతు మిత్ర రాజు ప్యానల్ సపోర్ట్ చేయగా, మిగతా 8 మండలాల మద్దతు ఇతరులకు చేశారు. పై విషయాన్ని తీసుకొని పరిగణలోకి తీసుకొని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడిగా మిత్ర ఫోటో స్టూడియో రాజు(పెద్దకొత్తపల్లి), ప్రధాన కార్యదర్శిగా కృష్ణ(అచ్చంపేట), కోశాధికారిగా రాఘవులు(నాగర్‌కర్నూలు) నూతన కమిటికి ఎన్నికైనట్లు ధృవీకరిస్తూ రాష్ట్ర కమిటీ ఆమోదించి, అతి ద్రోపత్రాలను వారికి అందజేశారు.తమను ఎన్నిక చేసినందుకు వారు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీ సమస్యలకు పరిష్కారమేది..!



నవతెలంగాణ-చారకొండ



చారకొండ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రం-2లో చాలా కాలంగా పలు సమస్యలు ఉన్నట్లు అంగన్వాడీ టీచర్ మంజుల మాట్లాడుతూ అంగ న్వాడీ బడిలో ఉన్న సమస్యలపై అధికారులకు చెప్పిన ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సరుకులకు రక్షణ ఏది...?

కిటికీలు సరిగ్గా లేనందున బడిలోకి ఎలుకలు, ఇతర కీటకాలు అంగన్వాడీ బడిలోకి ప్రవేశించే సరుకులను చిందర బందరుగా పడేస్తున్నాయి. పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారమైన గుడ్లను కూడా ఎలుకలు, నాశనం చేస్తున్నాయి. ఎలుకలు, పాములు కిటికీల ద్వారా బడిలోకి వస్తుండడంతో పిల్లలు, బాలింతలు, టీచర్ భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరైన కిటికీలను అమర్చి ఎలుకల నుంచి ఉపశమనాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు.

వంటగది, బండలు మరమ్మతు..?

బడిలోని వంట గదిలో సరుకులు, వంట సామగ్రి సర్దుకోవడానికి కనీసం సెల్ఫ్‌లు కూడా లేవు. అంగన్వాడీ బడి లోపల బండలు కూడా సరిగ్గా లేకపోవడంతో వాటి మధ్యన పగుళ్లు వచ్చి, చీమలు, ఎలుకలు గుంతలు తోడుతున్నాయి. దానివల్ల చాలా ఇబ్బంది కలుగుతున్నది. వంటగది సెల్ఫ్‌లు, బడి లోపల బండలు వాటిని మరమ్మత్తు చేపించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు.

ఆరుబయటే మలవిసర్జన...?

చాలా కాలంగా అంగన్వాడీ కేంద్రం-2లో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. విద్యార్థులు మూత్ర విసర్జన ఆరు బయటే చేస్తున్నారు. వాటికి సరైన స్థలం కూడా లేదు. నేటి బాలలే రేపటి పౌరులు అంటాం. అందుకే వారికోసం ఇప్పటికైనా మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలని కోరారు.

చివరగా అంగన్వాడీ కేంద్రానికి గత ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా పెయింట్ వేయలేదు. సున్నం మొత్తం రాలిపోయి గుర్తుపట్ట రాని పరిస్థితుల్లో ఉన్నది. పంచాయతీ కార్యదర్శి, పై అధికారులు స్పందించి పైన ఉన్న సమస్యలన్నీ పరిష్కరించగలరు.

పార్టీలకతీతంగా ప్రజల కోసం పాటుపడతా

- ప్రజా నాయకులు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం పార్టీలకతీతంగా తన వంతు సహాయ సహకారాలు అందించి ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని ప్రజా నాయకులు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాద్గుల రాములు(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రజానేత కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబానికి తనవంతుగా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హోళీ సంబరాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో హోళీ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ హోళీ వేడుకల్లో కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హోళీ నాడు మీ కష్టాలన్నీ తొలగించాలని, మీ జీవితం అనందమయం కావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ హోళీ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో పరిసర గ్రామంలో శుక్రవారం రంగుల రంగేళి హోళీ పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి కామ దహనం.. అనంతరం శుక్రవారం ఉదయం నుంచి వాయు వరుసలు లేకుండా చిన్నారులు, పెద్దలు, యువకులు, మహిళలు రంగులు చల్లుకొని హోళీ పర్వదిన సంబరాలు నిర్వహించారు. హోళీ హోళీన రంగమౌలి చెమ్మకాయిలోలి ఏడాదికో దినముమౌళి చమ్మ కాయిలోలీ అంటూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. మొత్తం మీద హోళీ సంబరాలు మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

చారకొండ : మండల కేంద్రంలో హోళీ సంబరాలు ఘనంగా జరిగాయి. హోళీ పండుగ సందర్భంగా యువతీ యువకులు రంగులతో ముంచేత్తారు. రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నారు. యువత రంగులు జల్లుకొని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులు రంగులు జల్లుకొని ఆనందంగా హోళీ సంబరాలను ఆస్వాదించారు.

ఉప్పునుంతల : మండలంలోని కాంసానిపల్లి, వెల్టూరు, రాయిచెడు, లతీపూర్, దేవదారి కుంట ప్రతి పల్లెల్లో వీధి వాడలలో హోళీ సంబరాలు అంబరాన్నంటాయి. అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా హోళీలో పాల్గొని రంగులు జల్లుకున్నారు. యువకులు సంబరాల్లో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. చిన్నపిల్లల కేరింతల మధ్య చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ హోళీ సంబరాల్లో మునిగిపోయారు. హోళీ సంబురం తీసుకురావాలని జీవితాలలో ఆనంద పరిమళాలు నిండిపోవాలని అందరి జీవితాలు, సకల సుఖ శాంతి సౌభాగ్య విజయాలు మీకు,



మీ కుటుంబ సభ్యులకు మండల ప్రజలకు, అధికారులకుశుభాకాంక్షలు తెలిపారు.

ఊరుకొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో హోళీ సంబరాలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. హోళీ సంబరాల్లో భాగంగా గురువారం రాత్రి ఆయా గ్రామాలలో గ్రామాల నడిబొడ్డున కామ దహనం చేసి హోళీ సంబరాలు ప్రారంభించారు. శుక్రవారం హోళీ సంబరాల్లో భాగంగా.. అన్ని గ్రామాల్లో ఆడమగ, చిన్న పెద్ద అనే తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా హోళీ సంబరాలు ఆనందోత్సవాలతో రంగులు జల్లుకుంటూ ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు యువకులు ఆటపాటలతో రంగుల హోళీని ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్, పెద్దకొత్తపల్లి, వెన్నచర్ల, పెద్దకర్పాముల, నక్కలపల్లి, మరికల్, ముష్టిపల్లి, సాతాపూర్ గ్రామాలలోని మాజీ, తాజా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, యువకులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు శుక్రవారం ఒకరికి ఒకరు వివిధ రంగులను చల్లుకొని హోళీ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ యువ నాయకులు ధన నరసింహ, మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డికోపుల ఎల్లయ్య ఆధ్వర్యంలో, వెన్నచర్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీ రవి కుమార్ మాజీ, సర్పంచ్ రాధా బాలస్వామి, ముచ్చబోతు శంకర్, ఇది గదిండ్ల మల్లేష్ ఆధ్వర్యంలో, నక్కలపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ మేకల చంద్రయ్య ఆధ్వర్యంలో, సాతాపూర్ గ్రామంలో గ్రామ యువ నాయకులు శివ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో, పెద్ద కార్పాముల గ్రామంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, సింగిల్ విండో అధ్యక్షుడు మెరుగు రాజు, నాగబాబు ఆధ్వర్యంలో, దేవుని తిరుమలాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ వి.సత్యం, మాజీ ఎంపీటీసీ ప్రతాప రెడ్డి, బోల్లె విష్ణు ఆధ్వర్యంలో, గ్రామ ఇమాన్ గౌడ్, మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు, నరేంద్ర ఆచారి, బొల్లె ఈశ్వర్ ఆధ్వర్యంలో, ముష్టిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, గాదరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, ఆదిరాల గ్రామంలో మాజీ సర్పంచ్ భాగ్యమ్మ కురుమయ్య, ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, మారేడుమాన్ గ్రామంలో మేకల చంద్రయ్య, దస్తగిరి ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలోని యువకులు, మహిళలు, చిన్నారులు హోళీ పండుగ సందర్భంగా రంగులు పూసుకుంటూ సీసాలో రంగులు పోసుకొని ఒకరిపై ఒకరు చల్లుకొని ఉల్లాసంగా ఆనందంగా జరుపుకున్నారు.





మహబూబ్‌నగర్ డెస్క్ : బిజినపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో పెద్ద చిన్న అనే తేడా లేకుండా శుక్రవారం హోళీ పండుగ సంబరాలను ఘనంగా చేసుకున్నారు. మండలంలోని పాలెం, చిన్నపీరు తాండ, మీట్యాతాండ, భీముడి తాండ, గంగారం, శాయిన్‌పల్లి, అల్లీపూర్, ఖానాపూర్ తదితర గ్రామాల్లో పెద్దలు, యువకులు మేళ తాళాల మధ్య ఆనందంగా రంగులు చల్లుకుంటూ గ్రామ పురవీధుల్లో ఇంటింటికి తిరిగి హోళీ పండగను సామూహికంగా నిర్వహించారు. భీముడి తాండలో డీజే పెట్టి పెద్ద ఎత్తున మహిళలు, యువకులు రంగలు చల్లుకుంటూ ఆటపాటలతో వైభవంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు ఒక్కరిక్కరు రంగులు చల్లుకొని హోళీ పండుగ శుభాకాంక్షలు ప్రజలకు తెలిపారు. హోళీలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి, గోవిందు రామకృష్ణ, అమృతారెడ్డి, లావణ్య, నాగరాజు, మట్ట బాలస్వామి, నట్టల బాలస్వామి, అడ్వకేట్ స్వామినాథ్, సలాం, గిరిజన నాయకులు గోవింద్ నాయక్, అమర్ నాయక్, మాన్యా నాయక్, లింబ్యా నాయక్, జమ్ముల అనిల్, రవీంద్రచారి, జాకీర్ హుస్సేన్, మల్లికార్జున్, కిశోర్, నాగరాజ్ గౌడ్, జమ్ముల కృష్ణయ్య, బాలస్వామి, గోపాల్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

వెల్దండ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వయసుభేదం లేకుండా చిన్నారి నుంచి పండు ముసలి వరకు రంగులు చల్లుకొని హోళీ వేడుకలలో పాల్గొన్నారు. గురువారం రాత్రి ఆయా గ్రామాలలో కామ దహనం కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.









అంగన్వాడీ కేంద్రాల్లో.. సమస్యలు తీరేనా..?

- హెల్పర్లు లేక టీచర్ల అవస్థలు
- సొంత భవనాలు లేకా..
- సెలవు రోజూ తప్పని పని ఏదో..
- పర్యవేక్షణ పరిమిత గ్రామాలకే
- ప్రైవేటు బడులను పట్టించుకోరు



నవతెలంగాణ-బల్మూరు

ఐసీడీఎస్ ప్రాజెక్టు బల్మూరు మండల పరిధిలోని మొత్తం అంగన్వాడీ కేంద్రాలు 61 ఉండగా అందులో మెయిన్ సెంటర్లు 51, మినీ 10 కేంద్రాలు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు 30 ఉండగా, అద్దె భవనాల్లో ఆరు అద్దెలేని ఇతర ప్రభుత్వ గహాలలో 25 ఉన్నాయి. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల వివరాల ప్రకారం.. నర్సాయపల్లి, బల్మూరు, చెన్నారం, కొండనాగుల, కొండారెడ్డిపల్లి, జినుకుంట ఉండగా హెల్పర్ పోస్టల ఖాళీల వివరాల ప్రకారం బల్మూరు 1, 4, 5 కేంద్రాలలో హెల్పర్లు ఖాళీ ఉండగా, మండల పరిధిలోని బాణాల 3వ కేంద్రంలో, కొండనాగుల 2, 5 సెంటర్లలో, మహాదేవపూర్ 2వ సెంటర్‌లో, గోదల్ 1వ సెంటర్‌లో, గోపాల్నగర్తాండ, రామాజీపల్లి, సీతారాంపూర్, బల్మూరు, చెన్నారం, కొండనాగుల, కొండారెడ్డిపల్లి, జినుకుంట గ్రామాలలో ఖాళీలు ఉన్నట్లు సంబంధిత అధికారుల సమాచారం. హెల్పర్లు లేని కేంద్రాలలో ఫ్రీ స్కూలు చిన్నారులకు ఆటపాటలతో విద్యాభ్యాసం చేయించ లేకపోతున్నామని, చిన్నారులను బడికి తీసుకొచ్చుకొని వంటలు చేసుకునేసరికే సమయం కాస్త గడిసిపోతుందని మళ్లీ వారిని ఇంటికి తీసుకెళ్లాల్సి వస్తుందని ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు విచారం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు భోజనాలయ్యాక కొంతమేర ఆటపాటలు నేర్పుతున్నప్పటికీ కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపుతున్నారని వాపోయారు. వయసు లేకున్నా చిన్నారులను ప్రైవేటు బడులు చేర్పించుకుంటున్నారని అధికారులకు చెప్పామని అయినా చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఫ్రీ స్కూలు నడపడం లేదని ఫోన్లోనే యాప్ప చేయడం లేదని ఆన్‌లైన్ పనులు పూర్తి చేయలేదని.. రిపోర్టులు ఆన్‌లైన్ చేయాలని అనేక పనులు అప్పజెప్తున్న ఫోన్లు కూడా మాకు సహకరించడం లేదని వాపోయారు. దీంతో సీడీపీఓ సూపర్వైజర్ల చిత్కారాలు ఎదుర్కొంటున్నామని కొందరి పట్ల చిన్నచూపు చూస్తున్నారని.. జీతాలు కూడా సకాలంలో అందడం లేదని విచారం వ్యక్తం చేశారు. మండలంలో దాదాపు 31 అంగన్వాడీ కేంద్రాలకు అద్దె భవనము లేదా.. వృథాగా ఉన్న ప్రభుత్వ గదులలో అంగన్వాడీ కేంద్రాలు నడుపుతున్నామని తెలిపారు. అక్కడ సరైన వసతులు లేక గర్భణీలు, బాలింతలు, ఫ్రీ స్కూలు చిన్నారులు అక్కడికి రావాలంటేనే అనుమానం వ్యక్తం చేస్తారని అంటున్నారు. సొంత భవనాలు ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు సైతం చుట్టూ ప్రహరి లేకపోవడం.. నీళ్ల వసతి లేకపోవడం, విద్యుత్తు సౌకర్యం లేకపోవడం.. మరుగుదొడ్ల వంటి సమస్యలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. సెలవు రోజు కూడా ఏదో ఒక పని పై అధికారులు చెప్తూనే ఉంటారని.. రిపోర్టులు చెప్పమని గుడ్లు వచ్చాయని, పౌష్టికాహారం వచ్చిందంటూ పాలు వస్తున్నాయని, బియ్యం వచ్చాయంటూ.. సెలవు అని పేరు లేకుండా.. సెలవు రోజు రోజు వస్తుంటాయని, తప్పని పరిస్థితిలో ఎక్కడ ఉన్నా. వెళ్లి తీసుకోవాల్సి వస్తుందని వాపోయారు. సెలవు రోజు సరుకులు సామాన్లు పంపించకుంటే బాగుంటదని పలువురు అభిప్రాయపడుతున్నారు. సీడీపీఓ సూపర్వైజర్‌లు మండలంలోని కొన్ని గ్రామాలకి పరిమితమై పర్యవేక్షణ చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఈ అధికారులు చూడడానికి రారని ఆయా గ్రామాల యువకులు చర్చించుకోవడం వినిపించింది. సంబంధిత అంగన్వాడీ ప్రాజెక్టు అధికారులు అన్ని గ్రామాలను విజిట్ చేసి అంగన్వాడీ సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఫ్రీ స్కూలు వయసున్న చిన్నారులను ప్రైవేటు బడుల్లో చేర్చుకుంటున్నారని, దీంతో అంగన్వాడీ కేంద్రాలలో ఫ్రీ స్కూలు చిన్నారుల సంఖ్య తగ్గుతుందని ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్రీ స్కూలు చిన్నారులను ప్రైవేటు బడులు చేర్చుకోకుండా సంబంధిత ఐసీడీఎస్ అధికారులు, విద్యా అధికారులు పర్యవేక్షించి ప్రైవేటు స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు యువజన సంఘాల నాయకులు కోరుతున్నారు.


– బల్మూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఎన్ని మినీ సెంటర్లు, మెయిన్ సెంటర్లు అయ్యాయో వివరాలు తెలుసుకునేందుకు సీడీపీఓ దమయంతిని ఫోన్‌లో కాంటాక్ట్ చేయగా.. అందుబాటులో లేరు.





సమగ్ర శిశు అభివద్ధి సేవా పథకం తెలంగాణలో గత పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే.. అన్న చందంగా సాగిందని వ్యాస విశ్లేషకులు.. మహిళా అభివద్ధి సంస్థల విమర్శ. ఈ ప్రభుత్వమైనా చొరవ చూపాలంటున్నారు. ఐసీడీఎస్‌కు కేంద్ర ప్రభుత్వ నిధులను.. రాష్ట్ర కేటాయింపులను అరకొరగా ఇచ్చినందునే.. ఐసీడీఎస్ ప్రాజెక్టులలో సిబ్బంది కొరత, టీచర్లు, హెల్పర్ల ఖాళీలు, సొంత భవనాలు లేక అని విస్తుబోతున్నారు. 'గర్భిణీ, బాలింత, పుట్టిన బిడ్డ ఆరోగ్యమే లక్ష్యంగా పౌష్టిక ఆహారం పంపిణీ.. తల్లీ బిడ్డల ఆరోగ్యం పల్లే పట్నాల సౌభాగ్యం.. మహిళల అభివద్ధి మా లక్ష్యం' అంటూ.. మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతుందని వేదికలందు సమయానుకూలంగా ప్రసంగాలు వింటుంటాం. ఐసీడీఎస్ పట్ల అంగన్వాడీ కేంద్రాల పట్ల చిత్తశుద్ధి చూపాలని కోరుతున్న టీచర్లు, హెల్పర్ల మనోగతం నవతెలంగాణలో..

ప్రైవేటీకరణలో భాగమే..



అంగన్వాడీ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ వైపు అడుగులేస్తున్నాయి. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్ర ప్రభుత్వం కూడా శిశు సంక్షేమానికి నిధులు కేటాయించకుండా, ఉద్యోగాలు భర్తీ చేయకుండా తప్పుకో చూస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆలోచనలు తిప్పి కొట్టి తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేదంటే సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యమాలు పెద్ద ఎత్తున చేపడతాం. గతంలో 24 రోజులపాటు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేశాం. కానీ ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేరలేదు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించాలి.

– ఎండీ.లాల్ అహ్మద్, సీఐటీయూ మండల నాయకులు, బల్మూరు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శనివారం | మార్చి 15, 2025 | www.navatelangana.com

హోలీ సంబురాల్లో కలెక్టర్, ఎస్పీ







నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా పోలీసులతో కలిసి శుక్రవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుంచి సాయుధ పోలీసులతో కలిసి కలెక్టర్ సిక్తా పట్నాయక్ బంగ్లాకు స్వయంగా వెళ్లి కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలీస్ అధికారులకు సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. అనంతరం ఎస్పీ కార్యాలయానికి చేరుకొని ఎస్పీ పోలీస్ సిబ్బందితో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ, పొడిరంగులు చల్లుతూ సందడి చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపి రంగుల మయం చేయాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకున్నారు. ఈ సంబురాల్లో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివ శంకర్, ఎస్ఐ లు నరేష్, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హోలీ వేడుకల్లో.. ఎమ్మెల్యే





నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన హోలీ సంబురాల్లో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి అనంతరం పట్టణానికి చెందిన నాయకులు యువకులు ఎమ్మెల్యేకి రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తీన్ మార్ డ్రం కొట్టి అందరినీ ఉత్సహపరిచారు. ఈ సంబురాల్లో మక్తల్ పట్టణానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హోలీలో.. ఉపాధి కూలీలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని ప్రదేశంలో శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా కూలీలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ సంబురాలు జరుపుకున్నారు. పని ప్రదేశంలో హోలీ జరుపుకోవడం చాలా సంతోషకరమని కూలీలు పేర్కొన్నారు .పనిప్రదేశంలో కూలీలు హోలీ జరుపుకోవడం సందర్భంగా కూలీలకు సీనియర్ మేట్ నరసింహ కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు పని ప్రదేశంలో హోలీ జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని 23 గ్రామపంచాయతీలో శుక్రవారం ఘనంగా హోలీ సంబురాలు జరుపుకున్నారు . చిన్న,పెద్ద తేడా లేకుండా ఒకరికీ ఒకరు రంగులు అంటించుకుని హోలీ పండును ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు , ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువ రైతు మృతి

- గ్రామంలో విషాదఛాయలు



నవతెలంగాణ - దామరగిద్ద

మండలపరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో గుండెపోటుతో యువ రైతు మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొత్త మలే మణిక్యప్ప (35) శుక్రవారం మధ్యాహ్నం తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా ఒకసారి హార్ట్ స్ట్రోక్ రావడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషాద సంఘటతో తో గ్రామంలో ఒక్కసారి తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. అతి చిన్న వయస్సులో కొత్త మలే మణిక్యప్ప మృతి చెందడం జీర్ణించుకోలేని విషయ మంటూ తోటి మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్త మలే మణి క్యప్పకు ఇద్దరు కుమారులు మహేష్, గణేష్ ఉన్నారు. ప్రస్తుతం ఇద్దరు నారా యణ పేట శ్రీసాయి ఇంగ్లీషు మీడియం స్కూల్లో చదువుతున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కేసు నమోదు

ఊట్కూర్ : గుర్తుతెలియని వ్యక్తులు మజీద్‌లో ఇటుక పెడ్డే విసిరివేయడంతో మజీద్‌లో ఉన్న అద్దం కొంతమేరకు పగిలిపోయిన సంఘటన మండల కేంద్ర మైన ఊట్కూర్ లోని బండేపు ఉన్న మజీద్ లో చోటు చేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని బండే పే ఉన్న మజీద్‌లో ఇటికే పేడ్డ గుర్తుతెలియని వ్యక్తులు విసిరేయడంతో మజీద్‌లో ఉన్న అద్దం కొంతవరకు పగిలిపోయింది. ఈ విష యం తెలుసుకున్న నారాయణపేట డీఎస్పీ , మక్తల్ సీఐ , ఎస్సైలు శుక్రవా రం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేయడం జరిగి ందని పోలీసులు తెలిపారు. హోలీ పండుగ సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్ లోని, మసీద్‌ల దగ్గర పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత



నవ తెలంగాణ - ఊట్కూర్

వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా మండల ఉన్నత అధికారుల ఆదేశం మేరకు.. మండల కేంద్రంలోని ఉపాధి పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు సీనియర్ మీట్ భీమ్ ఓఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని మండల అధికారులు ఆదేశాల మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూలీలకు అందజేయడం జరిగిందన్నారు. కూలీలు ఉదయం ఏడు గంటలకు పనికి వచ్చి దాదాపు ఉదయం 11 గంటల వరకు ఉపాధి పనులు నిబంధనల ప్రకారం పనులు చేసుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మేట్లు , ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో..
గ్రామ పంచాయతీలు

- మంజూరు కానీ బిల్లులు
- సొంత డబ్బులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు
- ఇబ్బందుల్లో పంచాయతీ కార్యదర్శులు
- ఏిదాదిగా అప్పులతో కాలం వెలదీస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామ పంచాయతీలలో నిధులు లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పంచాయతీల ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారింది. చెత్తను సేకరించి డంపింగ్ తంలించేందుకు ట్రాక్టర్లు డీజిల్ పోయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొన్నది. పంచాయతీ భవనాల కరెంట్ బిల్లులు కట్టడానికి నిధులు లేని పరిస్థితి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సకాలంలో పంపిణీ చేయక పోవడంతో గ్రామ పంచాయతీలలో తీవ్ర ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. మండల వ్యాప్తంగా 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ ఖాతాలలో నిధులు వేయాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అటువైపు చూడకపోవడంతో గ్రామానికి చేసిన అభివృద్ధి పనులకు బిల్లుల మంజూరు కోసం నెలల తరబడి ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకుండా పెండింగ్ పెడుతుందని దీంతో చేసేదేమీ లేక గ్రామ పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులతో కొంత అభివృద్ధి పనులు చేసినప్పటికీ వారికి సకాలంలో డబ్బులు రాక అప్పుల పాలయ్యే పరిస్థితి దాపురించిందని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడం ఇతర ఆదాయ వనరులు సరిగ్గా లేకపోవడంతో గ్రామాలలో కనీస సౌకర్యాలు పరిష్కరించాలంటే తమ సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశామని, చేసిన పనులకు సంబంధించిన డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులు నిలిచిపోకుండా ఉండేందుకు సొంత డబ్బులు సర్దుబాటు చేసినప్పటికీ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు వాటికి సంబంధించిన చెక్కులు పంపించి ఆరు నెలలు అవుతున్న ఇప్పటివరకు చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి పంచాయతీలకు నిధులు మంజూరు కాకపోతే పనులు ఎలా చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సొంత డబ్బులతో పనులు..

ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో మరోపక్క చేసిన పనులకు బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో చేసేదేమీ లేక గ్రామాలలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సొంత డబ్బులు వెచ్చించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారి సౌకర్యాలు నిమిత్తం అభివృద్ధి పనులు చేపట్టటం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు .గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో పంచాయతీల బాధ్యతలు కార్యదర్శులకు భారంగా ఉంది. ప్రస్తుతం పంచాయతీ పాలనలో పంచాయత్ కార్యదర్శులు కీలకం కావడంతో ప్రజలు ఏ సమస్య అయినా కార్యదర్శుల దృష్టికి తీసుకుని వస్తున్నారు. నిధులు లేకపోవడంతో సొంత డబ్బులు ఖర్చు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని పేర్కొంటున్నారు. ఊట్కూర్ మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు సొంతంగా దాదాపు రూ.3 లక్షల 25 వేలు అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరిగిందని, అలాగే లక్షలాది రూపాయలు బిల్లులు రావాల్సింది ఉందని పేర్కొన్నారు. మండలంలోని పులిమామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి దాదాపు సొంత డబ్బులు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామంలో బోర్ల మరమ్మతులు చేయించటం, గేట్ వాల్వ్ పని చేయించడం, ట్రాక్టర్‌కు డిజిల్ పోయించడం, గ్రామంలో దాదాపు 15 కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్ల సరఫరా కావటం లేదని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం కోసం పైప్‌లైన్ అమర్చి నీటిని సరఫరా చేయించడం జరిగిందని పేర్కొన్నారు.సొంత డబ్బులు కాక దాదాపు గ్రామ పంచాయతీకి రావాల్సిన బిల్లులు దాదాపు రెండు లక్షలు, అలాగే సొంత డబ్బులు లక్ష రూపాయలు దాకా బిల్లులు రావాల్సిందిఉందని , చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి దాదాపు రూ. 50 వేల నుంచి లక్షకు పైగా సొంత డబ్బులు ఖర్చు చేసి పనులు చేసినట్లు సమాచారం . మండలంలోని



గ్రామపంచాయతీ కార్మికులకు గత రెండు నెలల నుంచి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు.

నిత్యం ఇబ్బందులే...

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు నిలిచిపోవటంతో గ్రామాలలో కీలక పాత్ర పోషించి పంచాయతీ కార్యదర్శులు నిత్యం ఇబ్బందులతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. గత సంవత్సరం ఫిబ్రవరిలో పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసిన తర్వాత ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసింది.ప్రత్యేక అధికారులు తీరిక దొరికినప్పుడే గ్రామాలకు వెళ్లి వస్తున్నారని విమర్శలు లేకపోలేదు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడంతో ట్రాక్టర్లకు అవసరమైన డీజిల్‌తో పాటు పల్లె ప్రకృతి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త డంపింగ్ యార్డులు, నీటి సరఫరా , ట్యాంకుల క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ ,ఫాగింగ్ . వీధి దీపాల నిర్వహణ తదితర బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. ట్రాక్టర్లకు డీజిల్ పోయాలన్న అప్పు చేసి పోయించే పరిస్థితి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరి ంచడంలో నిధులు లేక ఇబ్బందికరంగా మారిందని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని, చేసిన పనులకు సంబంధించిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎండాకాలంలో నెలకొంటున్న నీటి ఎద్దడి..

ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవలసిన బాధ్యత సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఏఈతో పాటు పంచా యతీ కార్యదర్శిపై ఉంటుంది.

గ్రామాలలో పైప్‌లైన్ లీకేజీ లను సవరించడంతోపాటు ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని సరఫరా అందించడం తదితర పనులు చేపట్టే అవ కాశం లేకపోలేదు. ఐ ఎఫ్ ఎం ఎస్ లో పెండింగ్లో ఉన్న చెక్కులను ఈ నెలాఖరు వరకు గ్రామ పంచా యతీలకు అలాగే కార్యదర్శులకు సంబంధించిన చెల్లిం పులు జరిగితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పంచాయతీ కార్యదర్శులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బిల్లులు మంజూరు చేయాలి..



గ్రామంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలి. చెక్కులకు సంబంధించిన బిల్లులు (డబ్బులు) నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిం చడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీలకు సంబంధించి బిల్లులు మంజూరు చేయాలి.

- రవి , పంచాయత్ కార్యదర్శి, పులిమామిడి.

నిధులు విడుదల చేయాలి..



ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి. సొంతడబ్బులతో కొంతవరకు పనులు చేసిన ఆర్థికఇబ్బందులు తప్పడంలేదు.బిల్లులు మంజూరైతే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామపంచాయతీ కార్మి కులకు దాదాపు రూ.6 లక్షల వేతనాలు ఇవ్వాల్సి ఉంది. ఇత ర పనులు చేసిన వాటికి లక్షల్లో బిల్లులు రావాల్సింది ఉంది.

- శ్రీనివాస్‌రావు ,పంచాయతీకార్యదర్శి, ఊట్కూర్.

నాగిరెడ్డిపల్లిలో సమస్యల తిష్ట

- డ్రైనేజీలు కరువు
- అసంపూర్తిగా రోడ్డు
- మట్టిరోడ్లే దర్శనం
- సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తుల వేడుకోలు





నవ తెలంగాణ - ఊట్కూర్

పాలకులు, అధికారులు మారుతున్న తమ గ్రామంలో నెలకొన్న సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదు. దీంతో గ్రామాల్లో పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు సమస్యలు వింటున్నారు తప్పా పరిష్కారం కావడం లేదు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆరు వార్డ్‌లు ఉన్నాయి. వీటిలో దాదాపు 200 దాకా కుటుంబాలు నివసిస్తుంటాయి. వీటిలో దాదాపు 480 ఓటర్లు ఉంటారు 100 రేషన్ కార్డులు ఉన్నాయి. దాదాపు 600 మంది జనాభా ఉంటారు. గ్రామంలో సీసీ రోడ్లు , మురికి కాలువలు, రేషన్ దుకాణం లేక అవస్థలు పడుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్‌ని శుభ్రం చేయక పోవడంతో వాటర్ ట్యాంక్ నుంచి సరఫరా అయ్యే నీరును తాగే పరిస్థితి లేకుండా పోయిందని ఖమ్మం పక్కన ఉన్న కాలువలో బోర్లు ఉన్నాయి. కరెంట్ ఉంటేనే గ్రామంలో నీరు దొరికే పరిస్థితి. కర్ణాటక రాష్ట్రానికి కిలోమీటర్ దూరంలో ఉన్నందున గ్రామ సమస్యలు ఎవరూ పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో కనిపించని డ్రైనేజీలు..

గ్రామంలో మెయిన్ రోడ్డు ప్రాంతంలో దాదాపు పదిహేను సంవత్సరాల క్రితం మురికి కాలువ నిర్మించారు. గతంలో నిర్మించిన మురికి కాలు వ మట్టిపేరుకుపోయి ప్రస్తుతం రోడ్డుకు సమానంగా కావడంతో మురికి నీరు పారడానికి సరైన మురికి కాలువలు లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. గ్రామం మొత్తంలో ఒకటే మురికి కాలువ, గ్రామంలో ఆరు వార్డులలో ఎక్కడ కూడా మురుగు కాలువలు లేని గ్రామంగా నిలిచింది. మురుగు కాలువలు నిర్మించాలని అనేకసార్లు అధికారుల దృష్టి పాలకుల దృష్టికి తీసుకుని వెళ్లిన నేటి వరకు సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదు.

మట్టిరోడ్లే దర్శనం..

గ్రామంలోని ఆటో నరసింహులు ఇంటి సమీపం నుంచి నర్సప్ప ఇంటి సమీపం వరకు పాఠశాల సమీపం నుంచి కుమ్మరి లక్ష్మప్ప మెయిన్ రోడ్డులోని ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి చెరువు కట్ట వరకు తాయమ్మ దేవాలయం నుంచి పోతురాజు దేవాలయం వరకు, చంద్రయ్య ఇంటి సమీపం నుంచి వెంకటప్ప సమీపం వరకు , తెలుగు రాజు ఇంటి సమీపం నుంచి కేశవులు ఇంటి సమీప వరకు గౌలకుంట మాసమ్మ దేవాలయం వరకు మట్టి రోడ్ల దర్శనమిస్తున్నాయి. సీసీరోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొంది.

అసంపూర్తిగా రోడ్డు...

నాగిరెడ్డిపల్లి గ్రామం నుంచి సమస్త పూర్ గ్రామ లింక్ రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారి రాకపోకలు నిలిచిపోయాయి. ఎక్కువ శాతం రైతులకు సంబంధించిన పొలాలు ఎక్కువ సమస్త పూర్ రోడ్డు సైడ్ ఉన్నాయని రోడ్డు సరిగాలేని కారణంగా నిత్యం రైతులకు రాకపోకలు సాగించాలన్న ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామం నుంచి కొల్లూర్ గ్రామానికి లింక్ రోడ్డు సరిగ్గా లేకపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే రోడ్లకు మరమ్మతులు చేసి ప్రజలకు రోడ్లు ఉపయోగకరంగా ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.

ఇందిరమ్మ ఇళ్లకోసం ఎదురుచూపులు..

నూతన రేషన్ కార్డు పింఛన్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు. గ్రా మంలో దాదాపు 35 మంది దాకా పింఛన్లు మంజూరు కోసం 60 మంది దాకా నూతన రేషన్ కార్డుల కోసం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎదురుచూస్తున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామం లో దాదాపు 10 దాకా స్తంభాలు అవసరం ఉన్నా యని ఒక విద్యుత్ మినీ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్తాపూర్ రోడ్డును బాగు చేయండి..



నాగిరెడ్డిపల్లి గ్రామం నుంచి సమస్తాపూర్ వెళ్లే రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. దీంతో రైతులకు గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయి ంచాలి. అలాగే గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలి.

- ఈడిగి హనుమంతు, నాగిరెడ్డిపల్లి.

సమస్యలు పరిష్కరించాలి..



నాగిరెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను కొంతవరకు పరిష్కరించడం జరిగింది. గ్రామంలో నెలకొన్న మిగిలిపోయిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. గ్రామసమస్యల విషయంపై పాలకులు, అధికారులకు అనేకసార్లు విజ్ఞప్తి చేశాం.

- స్వాతి గోవింద్ గౌడ్, మాజీ సర్పంచ్

ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది..



నాగిరెడ్డిపల్లి గ్రామంలో సరైన మురుగు కాలువలు, సీసీరోడ్లు లేకపోవడంతో నిత్యం ఇబ్బందులకు గురవుతున్నాం. అనేకమంది రేషన్ కార్డులు పింఛన్‌లు లేక అవస్థలు ఎదుర్కొం టున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

- శంకరప్ప, గ్రామ మాజీ ఉపసర్పంచ్

ఉపాధ్యాయుడి 'ఆత్మీయ పలకరింపు'

- అలుపెరగని కష్టజీవి
- అంకితభావంతో ఉద్యోగ బాధ్యతల నిర్వహణ
- విద్యార్థుల గ్రామాల్లో పర్యటించి.. తల్లిదండ్రులతో ముఖాముఖి





నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠ శాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న లక్ష్మణ్, గతంలో జరిగిన ఉపాధ్యాయబదిలీలో ధ న్వా డ పాఠశాల నుంచి ఇక్కడకు రావడం జరిగింది. విద్యార్థుల విద్యాభివృద్ధికి సరికొత్త మార్గాన్ని ఎంచు కున్నారు. పాఠశాల వేళలకు ముందు, తర్వాత విద్యార్థుల గ్రామాల్లో పర్యటిస్తూ వారి తల్లిద ండ్రులను కలిసి, విద్యార్థుల ప్రగతిపై చర్చిస్తున్నారు.

విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయుడు..

ఉపాధ్యాయుడు లక్ష్మణ్ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్తున్నారు. అక్కడ విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖిగా మాట్లాడుతున్నారు.విద్యార్థుల చదువులో ఎదుర్కొ ంటున్న సమస్యలు, వారి ప్రగతి, తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చిస్తున్నారు.

తల్లిదండ్రులకు అవగాహన..

విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు ప్రాము ఖ్యతను వివరిస్తున్నారు. పిల్లల చదువుపై శ్రద్ధ వహించాలని, వారిని ప్రోత్సహించాలని సూచి స్తున్నారు. అలాగే, విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు..

ముఖ్యంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించారు. వారు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు తగిన సూచనలు చేస్తున్నారు. పదోతరగతి తర్వాత విద్యా ర్థులకు ఉన్న అవకాశాలు, ఉన్నత విద్యకు సంబం ధించిన విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు.

ఉపాధ్యాయుడి కృషికి ప్రశంసలు..

ఉపాధ్యాయుడు లక్ష్మణ్ చేస్తున్న ఈ కృషికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ఇతర ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | మార్చి 15, 2025 | www.navatelangana.com

గణేష్ ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి




నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడి చివరివరకు పేదల పక్షాన నిలిచిన సింగరాజు గణేష్ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. శుక్రవారం గుండెపోటుతో మృతిచెందిన మాజీ సర్పంచ్ భర్త గణేష్ భౌతికకాయానికి పార్టీ జెండా ఉంచి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండవల్లి మండలం ప్రాగటూరు గ్రామానికి చెందిన సింగరాజు గణేష్ గ్రామంలో భూస్వాములు చేస్తున్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. గ్రామీణ ఉపాధి హామీలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాడారని అన్నారు. పేద ప్రజల అండతో గ్రామంలో ప్రజా ప్రతినిధిగా తన భార్య రాధా చేత పోటీ చేయించి, సీపీఐ(ఎం) సర్పంచ్ గా గెలిచారని అన్నారు. సర్పంచిగా పనిచేసిన కాలంలో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడంలో కృషి చేశారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీ నిర్ణయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి నడుచుకున్న గణేష్ నేటి యువతరానికి, ప్రజాప్రతినిదులకు ఆదర్శం గా నిలిచారని అన్నారు.గణేష్ స్ఫూర్తితో జిల్లాలో మండలంలో దోపిడీ, పీడ నలకు వ్యతిరేకంగా పీడిత ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా కార్యదర్శి గౌస్ దేశ్, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహాంలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. గద్వాల సీపీ ఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పరంజ్యోతి, జీ.రాజు, ఉప్పేరు నరసింహ, ఈదన్న, రమేష్, మద్దిలేటి, న్యాయవాదులు లక్ష్మణ్, కుమార్, నాయకులు వెంకటేశ్వర్లు, చెన్ రాయుడు, రాఘవేంద్ర యాదవ్, మంచాల నరసింహ, దానయ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- అలంపూర్

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాడి చివరి వరకు పేదల పక్షాన నిలిచిన కామ్రేడ్ సింగరాజు గణేష్ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. శుక్రవారం గుండెపోటుతో మరణించిన మాజీ సర్పంచ్ భర్త గణేష్ భౌతికకాయానికి పార్టీ జెండాను కప్పి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండవల్లి మండలం ప్రాగటూరు గ్రామానికి చెందిన సింగ రాజు గణేష్ గ్రామంలో భూస్వాములు చేస్తున్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీలో, ప్రభుత్వ సంక్షేమ పథ కాలలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాడారని అన్నారు. పేద ప్రజల అండతో గ్రామంలో ప్రజా ప్రతి నిధిగా తన భార్య రాధమ్మ చేత పోటీచేయించి, సీపీఐ(ఎం) సర్పంచ్ గా గెలిచారని అన్నారు. సర్పంచిగా పనిచేసిన కాలంలో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడంలో కృషి చేశారని, ఎన్నికల సందర్భంగా ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీ నిర్ణయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి నడుచుకున్న గణేష్ నేటి యువతరానికి, ప్రజాప్రతినిదులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. గణేష్ స్ఫూర్తితో జిల్లాలో మండలంలో దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా పీడిత ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా కార్యదర్శి గౌస్ దేశ్, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహాం లు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. గద్వాల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పరంజ్యోతి, జీ రాజు, ఉప్పేరు నరసింహ, ఈదన్న, రమేష్, మద్దిలేటి, న్యాయవాదులు లక్ష్మణ్, కుమార్ నాయకులు వెంకటేశ్వర్లు, చెన్నరాయుడు, రాఘవేంద్ర యాదవ్, బి.నరసింహ, దానయ్య, పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠశాలలోని కంప్యూటర్లు ధ్వంసం



నవతెలంగాణ - గట్టు

దేవాలయం లాంటి పాఠశాలలో విద్య బుద్ధులు నేర్పిన పాఠశాలలో మండలంలోని మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలోని మూడు గదులలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి కంప్యూటర్లను ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని ఉదయం పాఠ శాల పనిచేస్తున్న వ్యక్తి చూస్తే తలుపులను విరగొట్టి గదులలోనే ఉన్న కంప్యూటర్లను ధ్వంసం చేశారన్న ఈ విష యాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లుకు తెలియ జేశారు. అనంతరం ఆయన ఆదేశాల మేరకు.. పాఠశాల ఉపాధ్యాయుడు రఘుకుమార్ పాఠశాలకు చేరు కొని ఈ విషయాన్ని గట్టు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు . అనం తరం అనంతరం గట్టు ఎస్ఐ ఆదేశాల మేరకు.. మాచర్ల జిల్లా పరిషత్ పాఠశా లలు లోని జరిగిన సంఘటన ఏఎస్ఐ అయ్యన్న కానిస్టేబుల్‌తో జరిగిన సంఘ టన స్థలాన్ని పరిశీలించారు ఎస్ఐ కేటీ మల్లేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సమయానికి బస్సులు రాక..

ప్రైవేటు వాహనాలే దిక్కు..!

- కర్ణాటక బస్సులు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న విద్యార్థులు
- విద్యార్థులు జేబులకు చిల్లు
- ఇబ్బందుల్లో విద్యార్థులు, ప్రయాణికులు
- ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి

నవతెలంగాణ - గట్టు

మండలంతో పాటు వివిధ గ్రామాల నుంచి విద్యార్థులకు గద్వాల్ డిపో బస్సులు సమయానికి లేకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు కర్ణాటక, ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో కర్ణాటక బస్సులో ప్రతిరోజు ఛార్జీలు పెట్టుకొని కొంతమంది మాత్రమే బడులకు, కాలేజీలకు వెళ్తుండగా.. బల్గేరా నుంచి అయిజకు గద్వాలకు చదువుకోడానికి పోవడానికి గట్టు మండల చుట్టుపక్కల ఉన్న గ్రామాల విద్యార్థులకు బస్సులు లేక ప్రవేట్ వాహనాలను ఆశ్రయించి కర్ణా టక బస్సులకు ఛార్జీలు పెట్టుకొని విద్యార్థులు పాఠశాల, కాలేజీలకు వెళు న్నారు. ప్రైవేట్ వాహనాలు, కర్ణాటక బస్సులకు చార్జీలు పెట్టుకోలేని విద్యార్థులు పాఠశాల, కాలేజీలకు వెళ్లకుండా ఇంటి దగ్గరనే కూలీ పనులకు పోయి మధ్యలో చదువుకు దూరమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న ఇప్పుడు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించారు. బలిగెర నుంచి అయిజ, శాంతినగర్, కర్నూలు, గద్వాలకు వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలు లేక కర్ణాటక వాహనాలను ఆశ్రయిం చాల్సిన దుస్థితి. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ గ్రామాల నుంచి దాదాపు అయిజ, గద్వాల, కర్నూల్ తదితర పట్టణాలకు వెళ్లాలంటే ప్రైవేటు వాహనాలే దిక్కయ్యాయి. గద్వాల డిపో బస్సు రోజుకి ఒకసారి లేఖ రెండు సార్లు మాత్రమే వెళ్తుంది అది కూడా ఎప్పుడు వస్తుం దో ఎప్పుడు పోతుందో కూడా అర్థం కాని పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం ఎవరికి చెందుతుందో అర్థంకాని పరిస్థితి.బల్గేరా , మాచర్ల , ఇందు వాసి తదితర గ్రామాల నుంచి రోజు వందల మంది పైగా ఇతర గ్రామాలకు మహిళలు విద్యార్థులు పాఠశాల, కాలే జీలకు, సొంత పనుల నిమిత్తం ఎంతోమంది రాకపోకలు కొనసాగిస్తుంటారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులు,ప్రయాణికులకు సరిపడే విధంగా గద్వాల్ డిపో బస్సులను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఘనంగా హోలీ సంబురాలు


జోగులాంబ గద్వాలలో..

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డికి పట్టణ నాయకులు, కార్యకర్తలు రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నాయకులకు, కార్యకర్తలకు రంగులు పుస్తూ మీ జీవితం కూడా అన్ని రంగుల లాగే ఆనందంగా, అందంగా రంగులమయం కావాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ - ధరూర్

ధరూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలోని ప్రజలు ఒకరిపై ఒకరూ రంగులు చల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు డీ. వెంకటన్న , జోగులాంబ గద్వాల జిల్లా వడ్డే సంఘం అధ్యక్షులు మన్నపురం రాములు, సీ ఆర్పీ నర్సింహులు , ధరూర్ సింగల్ విండో సీఈఓ డీ. రాజు, మహేంద్ర, ట్రాక్టర్ షోరూమ్ మేనేజర్ దేవన్న, శాంతన్న , గోవర్ధన్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

గట్టు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని హోలీ పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పిల్లలు , పెద్దలు , యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.


ధరూర్‌లో..


గట్టులో..

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ధరూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియంలో గురువారం ఎంఈఓ రవీంద్రబాబు , కే.ఎస్ యోగేందర్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో స్వయం సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రధానోపా ధ్యాయు రాలుగా జోయా జరీన్, జిల్లా కలెక్టర్ గా కార్తీక్, జిల్లా విద్యాధికారిగా అవంతిక, మండల విద్యాధికారిగా శివ, పాఠశాల సముదాయ ప్రధానో పాధ్యాయులుగా ధనూష, సీఆర్‌పీగా నరేంద్ర విధులు నిర్వర్తించారు.ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులుగా నిహా, ఉపాధ్యాయులుగా ఆలియా, తన్వీర్,. విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండ ల విద్యాధికారి పుట్ట రవీంద్ర బాబు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి కాంప్లెక్స్ సీఆర్ పీ నర్సింహులు , మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామంలోని అంగన్వాడీ టీచర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమ తులను ప్రధానం చేశారు. భవిష్యత్తులో విద్యార్థినీ, విద్యార్థులు, మంచిగా చదివి ఉన్నత స్థానంలో నిలువాలని ఆకాంక్షించారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం అని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం సందర్భంగా నాయకులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికం లని జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య అన్నారు. అరెస్టులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేని చేతకాని ప్రభుత్వం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగ హక్కు అని, హక్కులను కాల రాస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అరెస్టులతో నిర్బంధాలతో ప్రజా పాలన చేయలేరని అన్నారు. మీరు ప్రజా పాలన గాలికి వదిలేసి ఏ ఒక్క గ్యారం టీని అమలు చేయకుండా..నిర్బంధాలతో అరెస్టుతో తమ గొంతులను నొక్కలేరన్నారు. దమ్ము ధైర్యం ఉంటే పాలన చేయండి.. మీరిచ్చిన 6 గ్యారంటీలను 420 హామీలను అమలు చేయండి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి ఈ సెషన్ వరకు సస్పెండ్ చేయడం మీ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. రైతు రుణమాఫీ, భరోసా, వడ్లకు బోనస్ , రేషన్ కార్డు, పింఛన్, విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఉద్యోగాలు, మహిళలకు రూ.2500లు, విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వలేదని అన్నారు. ఈ 15 నెలల్లో రూ.1,50,000 కోట్ల అప్పు తెచ్చి రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టు అయిన కట్టినారా... తీసుకొచ్చిన అప్పు ఎక్కడ పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే సస్పెన్షన్ వేటు వేయడం దుర్మార్గమని అన్నారు.అరెస్ట్ అయినా వారిలో నాయకులు ముక్తార్, బీఆర్ఎస్‌వీ టౌన్ అధ్యక్షుడు మాల వీరేష్, మాజీ అధ్యక్షుడు కురువ వీరేష్, మత్తాలి, తులసి గౌడ్, మహేష్, దర్జీ వీరేష్ తదితరులు ఉన్నారు.

పార్థివ దేహాలకు నివాళి




నవతెలంగాణ - ధరూర్

మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన నీలోఫర్ ఆస్పత్రి హెచ్ ఓ డీ డా,, గార్లపాడు సర్వేశ్వర్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లో మృతిచెందారు. ధరూర్‌మండల కేంద్రంలో రఘువర్ధన్ మాతృమూర్తి తెలుగు గోవిందమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి వారి స్వగృహాలకు వెళ్లి మృత దేహలకి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ రఘు వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు వంట భాస్కర్, మాజీ సర్పంచ్ రఘురెడ్డి, హోటల్ హనుమంతు, దౌలు, రామకృష్ణ, వెంకట్రాములు, తిమ్ములు, పరశారాముడు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని, కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. గద్వాల నియోజకవర్గం పార్టీ నాయకులు బాసు హనుమంతునాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. అంతకుముందు అంబే ద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి బాసు హనుమంతు నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ పోలీసులు నిరసనకు అనుమతి ఇవ్వ కుండా తమకు అడ్డుపడ్డారని అన్నారు.. 'పేరుకేమో ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకొంటూ.. ప్రజల తరపున మాట్లాడే తమ పార్టీ సభ్యుల గొంతు నొక్కడం ఏమిటి' అని ప్రశ్నించారు. తెలంగాణ శాసనసభలో ప్రజాస్వామ విలువలకు పాతరేస్తూ నిరా ధార ఆరో పణలతో బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనని మాటలు అన్నట్టు ఆరోపించి అబద్ధాల ఆధారంగానే జగదీశ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటే కాంట్రాక్టులు, కమీషన్లు, ఢిల్లీకి పంపుతున్న మూటల విషయాలు ప్రజలకు తెలుస్తాయనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పథకం ప్రకారమే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అని విమర్శించారు. 'ప్రశ్నిస్తే కేసులు,అక్రమ అరెస్టులు, సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కటం, సస్పెండ్ చేయటం ఇదేనా ప్రజా పాలన?' అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోనేష్, బీచుపల్లి, శ్రీరాములు, గంజిపేట రాజు, తిరుమలేష్, తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య, గోవర్ధన్, ఆటో ముక్బాల్, వసుంధర, రమేష్, వీరేష్ గౌడ్, గంగాధర్, చిన్న, వెంకటేష్, జమాన్న, బతకన్నా, ఇమ్మనేయులు, అంజనేయులు, అనిల్, సురేందర్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాల విద్యార్థుల వీడ్కోలు





నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్‌లోని పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమంను "అల్ విదా" పేరుతో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రవేశం పొందిన మొదటి తరగతి నుంచి పదవ తరగతి వరకు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానిస్తూ మెమెంటోలు, కానుకలు అందజేశారు. 2024-25 విద్యాసంవత్సరంలో బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్, అకాడమిక్ ఎక్సలెన్స్ పురస్కారాలను విద్యార్థులకు అందజేశారు. సబ్జెక్టుల వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. వీడ్కోలు వేడుకల రెండవ రోజు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో, పాటలతో, హాస్యభరిత సన్నివేశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ. నాగలక్ష్మి , పాఠశాల డైరెక్టర్ కే.ఎస్.వీ. రవి ప్రకాశ్ మాట్లాడుతూ బాల్య జీవితం అనేది మధురస్మృతులతో నిండినదిగా నిలుస్తుందని, తిరిగి రాని జ్ఞాపకమని, విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, అహర్నిశలు శ్రమించి వాటిని సాధించాలని, క్రమశిక్షణయే జీవిత విజయానికి పునాది అని విద్యార్థులు తమ కృషితో ఉత్తమ ఫలితాలను సాధించి, గర్వించదగ్గ వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.